క్లుప్తంగా

ఆహార నాణ్యత పరిశీలన



వంటశాలలో వంటకాలను పరిశీలిస్తున్న మొబైల్ మెజిస్ట్రేట్ ఉషాలక్ష్మి కుమారి, సబ్‌జైల్ అధికారులు

కాకినాడ లీగల్: వివిధ నేరాలపై సబ్‌జైలులో ఉన్న ఖైదీలకు పెట్టే ఆహార నాణ్యతను కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.ఉషాలక్ష్మి కుమారి పరిశీలించారు. శనివారం స్థానిక స్పెషల్ సబ్‌జైల్‌ను న్యాయమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఉషాలక్ష్మి కుమారి మాట్లాడుతూ ఎకరికైనా న్యాయవాదులను పెట్టుకునే స్తోమత లేకపోయినా తమ సంస్థకు దరఖాస్తూ చేసుకోవచ్చన్నారు.అనేక చట్టలపై అవగాహన కల్పించారు. నాణమైన భోజనం ఉన్నదా? వంటశాల పరిశుభ్రంగా ఉన్నదా? సబ్‌జైలు పరిసరాలు ఎలా ఉన్నాదా... పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం.వీరబాబు, సబ్‌జైలు సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త విడిగా సేకరించాలి



గురజనాపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎల్‌పీఓ అన్నామణి

కరప: గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించేటప్పుడు తడి, పొడి చెత్త విడివిడిగా సేకరించి, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రానికి తరలించాలని డీఎల్‌పీఓ టి.అన్నామణి అన్నారు. మండలం గురజనాపల్లిలో శనివారం ఆమె మండల ఈఓపీఆర్డీ ఎస్వీ శ్రీనివాసరావుతో కలిసి పర్యటించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. ప్రజలను కలిసి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. పొడి చెత్త నుంచి ఎరువును తయారు చేసి, పంచాయతీలో అమ్మడం జరుగుతుందన్నారు. తక్కువ ఖరీదుతో లభ్యమయ్యే ఈఎరువుతో ఇంటి ఆవరణలో, కుండీలలో పూల మొక్కలు, ఆకుకూరలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.

బంగారం చోరీ

కాకినాడ క్రైం: తన ఇంట్లో బంగారం చోరీకి గురైందని చెబుతూ ఓ వ్యక్తి పోలీసుల్ని ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ దేవాలయం వీధి దువ్వూరి వారి సందులో నివాసం ఉంటున్న చంద్రకాంత్ జైన్ ఈ నెల 9న గుజరాత్‌కు వెళ్లి 16వ తేదీన తిరిగి వచ్చాడు. ఊర్లెళ్లి వచ్చి చూసే సరికి ఇంట్లో బీరువాలో ఉన్న 82 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. నాటి నుంచి సీసీ టీవీ పుటేజీలను పరిశీలించామని ఫలితం లేకపోయే సరికి పోలీసులను ఆశ్రయిస్తున్నానని చెబుతూ శనివారం రాత్రి కాకినాడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన భార్య ఇంట్లోనే ఉందని, పిల్లల్ని పాఠశాలకు తీసుకెళ్లిన సమయంలో దోచుకెళ్లి ఉంటారనే అనుమానాన్ని ఫిర్యాదులో వ్యక్తం చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాలిటెక్నిక్ & RRB GROUP-D
ఉచిత అవగాహన సదస్సు | అర్థమెటిక్ & రీజనింగ్ 1,000/-
BATCH START: 2-4-2025 9 AM
సాహిత్య అకాడమీ కాకినాడ 98485 99278

Indian Bank
ఇండియన్ బ్యాంక్, చిత్రాడ బ్రాంచి
డి.నెం.4-162, మెయిన్ రోడ్, 2వ స్ట్రీట్, చిత్రాడ, కాకినాడ జిల్లా-533406.

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)

టు, 1) M/s. సాయి శ్రీ వైష్ణవి ఆయిల్స్, యజమాని: శ్రీమతి యఱ్ఱంసెట్టి అనూష, డి.నెం. 4-74/1, చిత్రాడ, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533450. 2) శ్రీమతి యఱ్ఱంసెట్టి అనూష, భర్త: [illegible], డి.నెం.70-7-6/5/G1, G1, శ్రీ దుర్గ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థ నగర్, రోడ్డు నెం.4, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా-533001. చిరునామా-2: శ్రీమతి యఱ్ఱంసెట్టి అనూష, [illegible] 3) శ్రీమతి యఱ్ఱంసెట్టి అనంతలక్ష్మి, భర్త: యఱ్ఱంసెట్టి మునేశ్వరరావు, డి.నెం.70-7-6/5/G1, G1, శ్రీ దుర్గ అపార్ట్‌మెంట్స్, [illegible] నెం.4, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా-533001. చిరునామా-2: [illegible] అనంతలక్ష్మి, భర్త: యఱ్ఱంసెట్టి మునేశ్వరరావు, డి.నెం.8-3-4, [illegible] పోలీస్ స్టేషన్ దగ్గర, సూర్యారావుపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, [illegible]-533001.

డియర్ సర్ / మేడమ్,

విషయం: SARFAESI ACT, 2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద [illegible] హక్కును వినియోగించుకోవడానికి నోటీసు గురించి.

[illegible]

1. OCC – 7205844352 – Limit : Rs.9,50,000/-, Dt: 23.09.2022.
2. TL – 7301152157 – Limit : Rs.14,25,000/-, Dt: 23.09.2022.

[illegible] రూ.22,76,550/– (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) + 19.10.2024 తేదీ నుండి [illegible] ఇండియన్ బ్యాంక్, చిత్రాడ బ్రాంచ్ అధీకృత అధికారిచే మీకు ది.19-10-2024 తేదీన డిమాండ్ నోటీసును జారీచేసినారు.

[illegible]

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములను దిగువ పేర్కొనబడినవి

ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, [illegible] ఆర్.యస్.నెం.36/3 నందు 232 చ||గ|| లేదా 193.98 చ||మీ|| [illegible] తూర్పు: 35 అ|| : ప్లాట్ నెం.85; పడమర: 55 అ|| : ప్లాట్ నెం.87 [illegible] 40 అ|| [illegible] రోడ్డు; దక్షిణం: 38 అ|| : ప్లాట్ నెం.80.

[illegible] 19.10.2024 [illegible] రూ.22,76,550/- (అక్షరాల ఇరవై రెండు లక్షల [illegible] వందల యాభై రూపాయలు మాత్రమే) - 19.10.2024 తేదీ నుండి [illegible]

[illegible]

ప్రదేశం: కాకినాడ, తేది: 01.03.2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఊరూరా ఉగాది సందడి

- విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం
- వేప పువ్వు సేకరణలో చిన్నారులు, పెద్దలు

బోట్‌క్లబ్: తెలుగు సంవత్సరాది ఉగాదిని ఎంతో ఆనందంగా జరుపుకొనేందుకు నగర ప్రజలు సిద్ధమవుతున్నారు. ఉగాది పచ్చడి చేసుకొనేందుకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకొనేందుకు ప్రజలు శనివారం మార్కెట్టుకు రావడంతో మార్కెట్ కిక్కిరిసిపోయింది. నగరంలో ప్రధాన సెంటర్లలో ఉగాది పచ్చడికి కావాల్సిన చెరకు గడలు, మామిడి, కొబ్బరి, వేపపువ్వు తదితర వస్తువులు విక్రయించే దుకాణాలు వెలిశాయి. మధ్యాహ్నం నుంచి స్థానిక సర్పవరం జంక్షన్, భానుగుడి, అశోక్‌నగర్, గాంధీనగర్, రామారావుపేట, బాలాజీచెరువుసెంటర్, పెదమార్కెట్, జగన్నాధపురం తదితర ప్రాంతాల్లో పదికిపైగా రోడ్డు పక్కన తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి పచ్చడికి కావాల్సిన వస్తువులు విక్రయించారు. గత సంవత్సరం చిన్న కట్ట వేప పువ్వు రూ.10 విక్రయించగా ఈ ఏడాది రూ. 20కి విక్రయించారు. దీనితో పాటు అరటిపళ్లు, సపోట, కొబ్బరి, మామిడికాయ ధరలు కూడా గతేడాదితోపోల్చితే రేట్లు పెరిగాయి. కొబ్బరికాయ మామూళ్ల రోజుల్లో రూ. 20కి విక్రయించేవారు. ఉగాది పండుగ నేపథ్యంలో రూ.30కి విక్రయించారు. అరటిపండ్లు డజన మామాలు రోజుల్లో రూ.40కి విక్రయించేవారు. ప్రస్తుతం అవి కూడా రూ.60 విక్రయించారు. రేట్లు అన్నీ ఆకాశన్నంటనా కొనుగోలు చేయక తప్పలేదు.

కరప: మామిడి తోరణాలు.. పూల అలంకరణలు.. వేప పూత సుగంధాలు.. రంగురంగుల హరివిల్లులతో ప్రతి ఇల్లు తెలుగు సంవత్సరాది శోభను సంతరించుకున్నాయి. విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అన్ని సిద్ధం చేసుకున్నాయి. చెరకులోని తియ్యదనం, అరిటిలోని మధురం, కొబ్బరిలోని కమ్మదనం, వేప పువ్వులోని వగరు, చింతలోని పులుపు తదితర షడ్రుచుల మేలు కలయికే ఉగాది పచ్చడి. సుఖ సంతోషాలు, కలిమి, లేములలోని జీవిత మాధుర్యాన్ని చాటిచెబుతూ గ్రామాల్లో ఉగాది సంబరాలు జరుపుకొంటున్నాయి.

క్రోధినామ సంవత్సరంలోని ఒడిదొడుకులను అనుభవాలుగా చేసుకొని వాటిని అధిగమించి, కొత్త ఆశలతో విశ్వావసునామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాయి తెలుగు లోగిళ్లు. కరప మండలంలోని గ్రామాలు ఉగాది శోభతో కళకళలాడుతున్నాయి. శనివారం అంతా ఎక్కడ చూసినా ఉగాది ఏర్పాట్లే కనిపించాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా చిన్నారులు, పెద్దలు వేప చెట్లెక్కి పువ్వు సేకరణతో సందడి చేశారు. ఇళ్లను శుభ్రం చేసుకోవడం, పిండి వంటల తయారీ, వేప పువ్వును బాగు చేసుకోవడం తదితర పనుల్లో మహిళలు నిమగ్నమయ్యారు. పండగ నిర్వహణకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు వెళ్లిన వినియోగదారులతో కరప, నడకుదురు, వేళంగి, గొర్రిపూడి తదితర గ్రామాల్లోని దుకాణాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వేపచెట్లకు పూత బాగుండడంతో పొలాల్లో వేపపువ్వు సేకరణలో అందరూ నిమగ్నమయ్యారు. కాకినాడ-రామచంద్రపురం, కాకినాడ-కోటిపల్లి ప్రధాన రహదారులలో కూరగాయల దుకాణాల వద్ద వేప పువ్వును అమ్మకాలు సాగించారు.

ప్రత్యేక పూజలు

విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. కరప విష్ణ్వాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేయనున్నట్టు అర్చకులు పెద్దింటి అనంతాచార్యులు, గోపాలకృష్ణ తెలిపారు. యండమూరులోని సామ్రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, తర్వాత పంచాంగ శ్రవణం ఉంటుందని అర్చకుడు పెద్దింటి సీతారామం తెలిపారు. కూరాడ శివారు చినమామిడిడాడలోని పంచముఖేశ్వరస్వామి ఆలయంలో వంశపారంపర్య ధర్మకర్త మెర్ల వీరయ్యచౌదరి ఆధ్వర్యంలో ఉగాది పూజలు జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. నడకుదురు, గురజనాపల్లి, వేములవాడ, వేళంగి, పెద్దాపురప్పాడు, అరట్లకట్ట, కొరిపల్లి, వాకాడ, కూరాడ, గొర్రిపూడి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో పూజలు నిర్వహించనున్నారు.



భానుగుడి సెంటర్‌లో ఉగాది పచ్చడి కోసం వేపపువ్వు, కొబ్బరి తదితర వస్తువు కొనుగోలు చేసుకొంటున్న ప్రజలు



వేములవాడ సమీపంలోని పొలాల్లో వేప పువ్వు సేకరిస్తున్న యువకులు



వేప పువ్వు

ఉగాది శుభాకాంక్షలు



మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

బోట్‌క్లబ్: కాకినాడ సిటీ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు నూతన సంవత్సరం అన్ని కుటుంబాల్లోనూ సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆకాక్షించారు.

నైట్ షెల్టర్ పరిశీలన

కాకినాడ లీగల్: కాకినాడ మండల న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా స్థానికి రామారావుపేటలోని నైట్ షెల్టర్ హోంను కాకినాడ మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి.శ్రీదేవి శనివారం సందర్శించారు. హోమ్ పరిసర ప్రాంతాలు, రిజిస్టర్లను న్యాయమూర్తి పరిశీలించారు. ఈ నైట్ షెల్టర్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. వసతి కేంద్రానికి వచ్చిన వారితో మాట్లాడి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

రేపు జిల్లా స్థాయి రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపికలు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): జిల్లా రెజ్లింగ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లాస్థాయి రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు డాక్టర్ గుబ్బల ఎలీషా బాబు శనివారం తెలిపారు. అండర్-15, అండర్-20 విభాగంలో బాల, బాలికల విభాగంలో ఎంపికలు జరుగుతాయన్నారు. అండర్-15 విభాగంలో 2010-2012, అండర్-20 విభాగంలో 2005-2008 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. ఎంపికైన జట్లు ఏప్రిల్ 4 నుంచి 6 వరకు రాజమహేంద్రవరంలో జరిగే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఎంపికలకు కాకినాడ డీఎస్ఏలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

నెలాఖరులోగా పన్ను బకాయిలు చెల్లించాలి

కాకినాడ రూరల్: జీఎస్టీలో ప్రవేశపెట్టిన ఆమ్నెస్టీ స్కీమ్ కోసం ట్యాక్స్ బకాయిలను మార్చి 31లోగా చెల్లించాలని వ్యాపారులను కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ జి.సుమతి కోరారు. రమణయ్యపేటలో కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయం నుంచి శనివారం ఆమె మీడియా ద్వారా వ్యాపారులకు పలు సూచనలు చేశారు. 31లోపు ట్యాక్స్ బకాయిలు చెల్లించడం ద్వారా పెనాల్టీ, వడ్డీ నుంచి మినహాయింపు లభిస్తుందన్నారు. అలాగే మార్చి నెలాఖరులోగా ఫైల్ చేయాల్సిన రిటర్నులు దాఖలు చేసి ట్యాక్స్ చెల్లింపులు చేయాలని కోరారు.

అమ్మవార్ల ఆలయాలకు పోటెత్తిన భక్తులు



భక్తులకు ప్రసాదం అందిస్తున్న దాతలు తలాటం హరీష్, అన్నపూర్ణ దంపతులు

కాకినాడ రూరల్: గ్రామాల్లో గ్రామ దేవతలకు జాతరలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జాతరలు నిర్వహించి సంబరాలు చేశారు. వాకలపూడిలోని గంగాలమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంతరంగ వైభవంగా జరిగాయి. శనివారం తెల్లవారు జాము నుంచి అమ్మవారి దర్శనాలు భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు, గ్రామస్తులు రావడంతో వాకలపూడి - వలసపాకల రోడ్డులో వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. గంటల తరబడి వాహనాలు ట్రాఫిక్‌లో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే పంతం నానాజీ, కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. నేమాం, ఇంద్రపాలెం, తదితర గ్రామాలలో అమ్మవార్ల జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

ప్రసాదం పంపిణీ

బోట్‌క్లబ్: స్థానిక సూర్యారావుపేటలోని నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో కొత్త అమావాస్య సందర్భంగా శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు హరీష్ స్టోర్స్ అధినేత తలాటం హరీష్ సౌజన్యంతో ప్రసాదం పంపిణీ చేశారు. ప్రసాదం దాతలు హరీష్, అన్నపూర్ణ దంపతులను ఆలయ ఈఓ వీర్రాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ తలాటం నానీ అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోట్‌క్లబ్: కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరొందిన టూటౌన్ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకొనేందుకు నగర ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండు, మూడు కిలోమీటర్లు మేర భక్తులు క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. క్యూలైన్‌లో భక్తులుకు ఇబ్బంది లేకుండా ఛీఫ్‌ఫెస్టివల్ అధికారి వడ్డి ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. రాత్రి ఆలయంలో పెద్ద జాగారం ఎంతో వైభవంగా నిర్వహించారు. స్థానిక పెద్దమార్కెట్‌లోని నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ఉగాది పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న వెంకట దుర్గాప్రసాద్

బోట్‌క్లబ్: హైదరాబాద్‌కు చెందిన విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ ఉగాదిని పురస్కరించుకొని స్థానిక రాయల్‌పార్కు హోటల్‌లో శనివారం వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి ఉగాది పురస్కారాలు అందించారు. విద్యారంగంలో చేసిన సేవలకు గాను కాకినాడ ఆచార్య కళాశాలకు చెందిన డైరెక్టర్ పోలిశెట్టి వెంకట దుర్గాప్రసాద్ ఉగాది పురస్కారం అందుకున్నారు. పిఠాపురం విశ్వవిజ్ఞాన పీఠాధిపతి ఉమర్ ఆలీషా, ఫిల్మ్ డైరెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వీర శంకర్ చేతుల మీదుగా అవార్డు అందించారు.

పీడీఎఫ్ ఎప్పుడూ ప్రజాపక్షమే..



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

కాకినాడ సిటీ: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చరిత్రలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎప్పుడూ ప్రజాపక్షమే వహించిందని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవీ) పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కాకినాడ యూటీఎఫ్ హోంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాసనమండలి–పీడీఎఫ్ పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. 2007లో ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి తరపున చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్, రామిరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ గేయానంద్, ఎంవిఎస్ శర్మ వంటి వివిధ రంగాల నిపుణులు, విద్యావంతులు 13 మంది 17 సార్లు ప్రజాపక్షాన నిలబడ్డారని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం శాసనమండలి ఏర్పడినప్పటి పరిమితులు ఉన్నాయన్నారు. చట్టప్రకారం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పీడీఎఫ్ సభ్యులు ఉద్యమాల డిమాండ్లను, వివిధ ప్రజా పక్షాల కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అదే విధంగా పార్లమెంటరీ రంగంలో విలువలను నిలబెట్టడానికి పీడీఎఫ్ సభ్యులు ఆచరించిన నడవడిక స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. పీడీఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షాన ఉందన్నారు. సదస్సుకి ముందు దువ్వా శేషుబాబ్జీ రచించిన నవ సమాజం కోసం పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ కట్టా కృష్ణారావు పరిచయం చేశారు. తూర్పుగోదావరి జిల్లా శ్రామిక వర్గాల పోరాట చరిత్రే ఈ పుస్తకమని కొనియాడారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు, దువ్వా శేషుబాబ్జీ, ఆర్‌వీఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్ గోవిందరాజులు, రమణ, సాయిరాం పాల్గొన్నారు.

కుల గణన సక్రమంగా చేయలేదు

కాకినాడ సిటీ: ఎస్సీ వర్గీకరణ విషయంపై నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో ఏర్పాటైన వన్‌మన్ కమిషన్ సరైన రీతిలో కులగణన చేయలేదని, ఇదంతా చంద్రబాబునాయుడు కనుసైగల్లోనే జరిగిందని ఆంధ్ర మాల సంఘాల జేఏసీ ప్రతినిధులు ఆరోపించారు. శనివారం కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో ఆంధ్ర మాల సంఘాల సమావేశం జేఏసీ నాయకులు సిద్ధాంతుల కొండబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నలుమూలల నుంచి మాల సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో కులగణన చేయకుండా మాల, మాదిగల మధ్య వన్ శాతం తేడా చూపిస్తూ దొంగ లెక్కలతో మాలలను మరోసారి ప్రభుత్వ పెద్దలు మోసం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ రద్దయ్యే వరకు మా ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని జేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ ఎస్సీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, తుమ్మల నూకరాజు, మురారి కుమార్, పిల్లి శివకుమార్, చెంగల్‌రావు, కిరణ్‌కుమార్, బాబూరావు, గురునాథ్, నానిబాబు, కామేశ్వరరావు, శ్రీహరి, పులి ప్రసాద్, జుత్తుక నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఎన్టీఆర్ వైద్య సేవల బిల్లులు చెల్లించాలి

కాకినాడ సిటీ: ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.3 వేల కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో నెలవారీ ఖర్చులకు కూడా ఇబ్బంది ఎదురవుతోందని పేర్కొన్నారు. తక్షణమే కనీసం రూ.1,500 కోట్ల బిల్లులు మంజూరు చేయాలని, మిగిలిన బిల్లులకు స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీ రేట్లు పునర్విచారణ చేయకపోవడంతో సమస్యలు మరింత తీవ్రమయ్యాయన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 7 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి జె.నరసింహ నాయక్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ పి.రాధాకృష్ణలకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.రామకృష్ణ, వాడ్రేవు రవి, ఆనంద్, రామ్మోహన్, ఉమ పాల్గొన్నారు.

ఉమామనో వికాస కేంద్రానికి బస్సు



బస్సులను అందిస్తున్న ఓఎన్జీసీ ఈడీ రత్నేష్‌కుమార్ తదితరులు

కాకినాడ రూరల్: వాకలపూడిలోని ఉమా ఎడ్యూకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ(ఉమా మనోవికాస కేంద్రం)లో విభిన్న ప్రతిభావంతులు రవాణా కోసం ఓఎన్జీసీ సంస్థ సీఎస్ఆర్ నిధులతో బస్సును సమకూర్చింది. ఉమా మనో వికాస కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో 36 సిటింగ్ బస్సు, కృత్రిమ పరికరాలను ఓఎన్జీసీ ఈడీ రత్నేష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా దివ్యాంగులకు ప్రయోజనం చేకూరేలా బస్సు అందించడంతో పాటు 30 మందికి మూడు చక్రాల సైకిళ్ళు, కృత్రిమ కాళ్ళు, వీల్‌చైర్లు అందించడంపై చాలా సంతోషంగా ఉందని రత్నేష్ కుమార్ తెలిపారు. ఉమా మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎస్పీ రెడ్డి మాట్లాడుతూ ఓఎన్జీసీ సంస్థ దివ్యాంగులకు కావల్సినవి గుర్తించి అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఓఎంఎస్ చైర్మన్ శ్వేత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, సర్ఫేస్ మేనేజరు ప్రభల సేన్ గుప్తా, హెచ్‌ఆర్ హెడ్ సునీల్‌కుమార్, సాడాబ్ అన్వర్, ఉమా మనోవికాస కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టరు సత్యనారాయణ రెడ్డి, జాయింట్ డైరెక్టరు ఉమారెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో రేపు శాంతి ర్యాలీ

కాకినాడ రూరల్: బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా కాకినాడ క్రైస్తవ సమాజం సమక్షంలో మృతునికి కుటుంబానికి ధైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం సోమవారం శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్టు కాకినాడ క్రిస్టియన్ జాయింట్ కమిటీ తరపున సీవైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టరు డాక్టరు బీహెచ్‌వీ మూర్తిరాజు తెలియజేశారు. రమణయ్యపేటలో సీవైఎఫ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల, మత, పార్టీకు అతీతంగా క్రైస్తవులు మాత్రమే కాక మానవతావాదులందరూ తమ మద్దతుగా శాంతి ర్యాలీలో పాల్గొవాలని కోరారు. ఉదయం ఏడు గంటలకు భానుగుడి జంక్షన్ నుంచి కొండయ్యపాలెం ముత్తా గోపాలకృష్ణ వారధి మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని వినతిపత్రం అందించనున్నట్టు మూర్తిరాజు తెలిపారు. కార్యక్రమంలో బిషప్ రెడ్డి జ్యోతికుమార్, దూదిపాల్ శ్రీనివాస్, సునీల్, జంగా గగారిన్, విజయ భాస్కర్, బుజ్జిబాబు, జోసఫ్ బెన్నీ, రిక్కీ గూటం, ఐజాక్, కొమ్ము రాజు, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు, పెట్టుబడులపై అవగాహన

బోట్‌క్లబ్: కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కామర్స్, అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు పొదుపు, పెట్టుబడులపై అవగాహన కల్పించి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ కాకినాడ చాప్టర్ చైర్మన్ తాళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని కాకినాడ చాప్టర్ కార్యాలయంలో పైడా కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు, పొదుపు, పెట్టుబడులపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. కొటక్ సెక్యూరిటీస్ రీజనల్ మేనేజర్ జీకే శ్రీనివాస్ విద్యార్థులకు బ్యాంకింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ వైస్ చైర్మన్ పవన్ కుమార్, ట్రెజరర్ పీఎస్ఎన్ మూర్తి, సభ్యులు భాను నారాయణరావు, లోక్‌నాథ్ పాల్గొన్నారు.

నేవీ విన్యాసాల కోసం సూర్యారావుపేటలో పారిశుధ్య పనులు

కాకినాడ రూరల్: ఇండో - అమెరికా నేవీ విన్యాసాలు ఏప్రిల్ 8 నుంచి కాకినాడ సూర్యారావుపేట బీచ్‌లో జరగనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టరు వివిధ శాఖల అధికారులతో సమీక్షించి, నావీ విన్యాసాలకు అవసమయ్యే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బీచ్ ప్రాంతంలో చెత్తను తొలగించి, ఇసుక దిబ్బలను చదును చేయడంతో పాటు తాగునీటి సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు పోలీసులు బందోబస్తు గురించి అధికారులతో సమీక్షించారు. ఈ నేపథ్యంలో డీఆర్వో వెంకటరావు, డీపీఓ రవిబాబు, కాకినాడ రూరల్ ఈఓ పీఆర్ అండ్‌ఆర్‌డీ రామాంజనేయులు, సూర్యారావుపేట పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి తదితరులు పారిశుధ్య పనులు, ఇసుక దిన్నెలు చదును వంటి పనులకు శనివారం దగ్గరుండి చేయించారు.

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు
ది రియల్ ఇండియన్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ కమ్ సేల్
ఇండియన్
ఆర్ట్ & క్రాఫ్ట్ షాపింగ్ ఫెస్టివల్ - 2025
సమయం : ఉ. 10:30 నుండి రా. 9:30 వరకు
ఆఖరు తేది ఏప్రిల్ 13
ప్రవేశము & పార్కింగ్ ఉచితం
స్థలం: ఆనంద భారతి ఎగ్జిబిషన్ గ్రౌండ్
లలిత హాస్పిటల్ రోడ్, కాకినాడ.

Join in our Registered Chit Schemes and prosper your Business & Family
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు
PORT CITYCHITS PRIVATE LIMITED
పోర్ట్ సిటీ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
మెజెస్టిక్ సినిమా వీధి, కాకినాడ - 1.
ఫోన్: 0884-2366162, 90598 35804
portcitychitskkd@gmail.com
పొదుపులో ప్రథమం... జిల్లాలో అగ్రస్థానం

వివాహ వేడుకలు మీవి.. అదిరిపోయే గిఫ్ట్ మావి
SPOT GIFTS
స్పాట్ గిఫ్ట్
చందన బ్రదర్స్ షాపింగ్ మాల్
కాకినాడ
www.chandanamallkakinada.com